# ఎక్సలెంట్ స్కూల్ మోసం..?

- ఎక్స్‌లెంట్ హైస్కూల్ పేరుతో అక్రమంగా స్కూల్ నిర్వాహణ
- విద్యార్థులకు మాత్రం భాష హైస్కూల్ పేరుతో సర్టిఫికెట్లు
- ప్రమాదంలో విద్యార్థుల భవిష్యత్
- పెట్రోల్‌బంక్ పక్కనే స్కూల్ నిర్వహాణ
- 1000 మంది విద్యార్థుల ప్రాణాలకు పొంచిఉన్న ప్రమాదం
- ఎంఈఓకు ఫిర్యాదు చేసిన స్థానికులు




**దశ, మణుగూరు:** ఎక్స్‌లెంట్ విద్యా సంస్థల పేరుతో మణుగూరు సబ్ డివిజన్‌లో విద్యార్థుల భవిష్యత్‌ను ఫణంగా పెట్టి ఆ సంస్థ యాజమాన్యం వ్యాపారం చేస్తుందని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మణుగూరు సబ్ డివిజన్‌లో గల మణుగూరు, ఏడూళ్లబయ్యారం, కరకగూడెం, అశ్వాపురం మండలాలలో ఎక్స్‌లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పేరుతో ఘరానా మోసానికి పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతుంది. ఏజెన్సీ ప్రాంత ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఇక్కడ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఎక్స్‌లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మోసం చేస్తున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుంది. స్కూల్ అనుమతుల ఒక పేరుతో తెచ్చుకొని మరొక పేరుతో విద్యా సంస్థలు నిర్వహించడం తో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పినపాక మండలం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో గల ఎక్స్‌లెంట్ స్కూల్ పేరుతో నడుస్తుండగా వాస్తవంగా విద్యాశాఖ వద్ద మాత్రం కేవలం భాష హైస్కూల్ పేరుతో మాత్రమే అనుమతులు ఉండటం గమనార్హం. కాని అన్ని గ్రామాల్లో వారి స్కూల్ బస్సులపై మాత్రం ఎక్స్‌లెంట్ స్కూల్ పేరుతో ప్రచారం చేయడంతో గ్రామల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పూర్తి వివరాలు తెలియక మోసపోతున్నట్లు తెలుస్తుంది. ఇలా అమయాక ప్రజలను మోసం విద్యా సంసధను నడపడం కేవలం ఎక్స్‌లెంట్ స్కూల్‌కే సాధ్యమవుతుందని మండలంలో ప్రచారం జరుగుతుంది. దీనిపై ఇప్పటికే ఎంఈఓ నాగయ్యకు సీతంపేట గ్రామానికి చెందిన కొండేరు రాము లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం గమనార్హం.



**ఎక్స్‌లెంట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి**

తప్పుడు పేర్లతో స్కూల్స్ నడుపుతూ విద్యార్థులను మోసం చేస్తున్న ఎక్స్‌లెంట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని, లేనియెడల 1000 మంది విద్యార్థుల భవిష్యత్ కోసం వారి తల్లిదండ్రులతో కలిసి అందోళనలు చేపడతామని, ఉన్నతాధికారలకు ఫిర్యాదు చేస్తాము.

**- కొండేరు రాము, సీతంపేట**

**భాషా హైస్కూల్ పేరుతోనే అనుమతులు**

ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో గల ఎక్స్‌లెంట్ స్కూల్‌కు భాషా హైస్కూల్ పేరుతోనే ప్రభుత్వం నుండి అనుమతుల ఉన్నాయి. స్థానికుల నుండి ఫిర్యాదు మేరకు విచారణ చేపడుతాం.

**- పినపాక ఎంఈఓ నాగయ్య**




## పెట్రోల్ బంక్ పక్కనే ప్రమాదంగా ఎక్స్‌లెంట్ స్కూల్

ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో గల ఎక్స్‌లెంట్ స్కూల్ అనుమతుల విషయం లో తప్పులు ఉండటం ఒక ఎత్తయితే పెట్రోల్ బంక్ పక్కనే పాఠశాల నిర్వహిస్తుండటం గమనించదగ్గ విషయం. ఇదే పాఠశాలలో సుమారు 1000 మంది విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు పెట్రోల్ బంక్ పక్కనే ఎక్స్‌లెంట్ స్కూల్‌కు ప్రభుత్వం ఎలా అనుమతులు మంజూరు చేసిందని మండల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంక్ పక్కన ఉన్న ఎక్స్‌లెంట్ స్కూల్‌పై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని లేనియెడల 1000మంది విద్యార్థల ప్రాణాలకు భారీ ముప్పు ఉందని సీతంపేట గ్రామానికి చెందిన కొండేరు రాము ఏంఈఓ నాగయ్యకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులను స్పందించి ఎక్స్‌లెంట్ స్కూల్ పేరుతో అమాయక విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మణుగూరు సబ్ డివిజన్ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# తీవ్ర ఎండల నేపథ్యంలో హీట్ వేవ్ కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలి

❖ నగరపాలక సంస్థ కమిషనర్ శరత్ చంద్ర



**దశ నల్గొండ:** వేసవి కాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు నల్గొండ నగరపాలక సంస్థ కమిషనర్ శరత్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నల్గొండ కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి హీట్ వేవ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినదని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా వేడి తరంగాల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు తక్షణ స్పందన అందించబడుతుందని పేర్కొన్నారు.

**టోల్ ఫ్రీ నంబర్: 18004251422**

**వాట్సాప్ నంబర్: 6305951279**

ఈ కంట్రోల్ రూమ్ ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు అధికారులు, సానిటరీ సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పై నంబర్లను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

- ప్రధాన కూడళ్లలో తాగునీటి సదుపాయం కల్పించడం
- అవసరమైన ప్రదేశాలలో శీతల నీటి పాయింట్లు ఏర్పాటు చేయడం
- ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద తాత్కాలిక నీడ సదుపాయాలు ఏర్పాటు చేయడం
- పేదవర్గాల కోసం తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం
- వైద్య శిబిరాలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు
- ప్రజలు కూడా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు
- ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా పై కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించి సేవలు పొందాలని ప్రజలను కోరారు
- ప్రజలందరూ జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి

# కదం తొక్కిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఇజేఏసి తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అదికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నల్లబ్యాడ్జీలు ధరించి మండుటెండను సైతం లెక్క చేయకుండా మధ్యాహ్న భోజన సమయంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఇ జేఏసి ప్రొగ్రాం కన్వీనర్ మట్టపల్లి రాధాక్రిష్ణ, టీజీఈ జేఏసి జిల్లా చైర్మన్ ఎస్.కె. జానిమియా, సెక్రటరీ జనరల్ భూపాల్, అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగెళ్ల జితెందర్ రెడ్డిలు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం టీజీఈ జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పీఆర్సి ఏర్పాటై 30 నెలలు పూర్తయినందున ప్రభుత్వ ఉద్యోగులకు 51శాతం ఫిట్మెంట్ తో తెలంగాణాలో 2వ పీఆర్సి అమలు చేయాలన్నారు. పీఆర్సి గడువు పొడిగించవద్దని వెంటనే పీఆర్సి నివేదిక తెప్పించి జూన్ 2 లోపు పీఆర్సి అమలు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం రూ 700ల కోట్ల పెండింగ్ బిల్లులు విడుదల చేసినప్పటికి రాష్ట్రంలో నెలకు సగటున 600ల మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండగా బకాయిలు బారీగా పేరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రబుత్వం వెంటనే స్పందించి తమ ప్రధాన సమస్యలను పరిష్కరించని పక్షంలో టీజీఇ జెఏసి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఇ జేఏసీ కో చైర్మన్లు సోమయ్య,ఆకాష్ వర్మ, అంజయ్య, కృష్ణారెడ్డి, వి వెంకటేశ్వర్లు, రాంబాబు, జహంగీర్ శ్రీనివాస్, సెక్రటరీ దున్న శ్యామ్, రవికుమార్,యాదగిరి, వెంకటయ్య, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యదర్శి సిహెచ్.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆకాంక్షల నెరవేర్పు కొరకు కొత్త పార్టీ

❖ తెలంగాణ జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ ప్రజలు ఊహించిన ప్రత్యేక రాష్ట్రం రాలేదని సంపూర్ణ సర్వోదయ తెలంగాణ ఏర్పాటు కోసం కవితక్క ప్రజల్లోకెళ్ళి పోరాడుతున్నదని తెలంగాణ జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణ కేంద్రంలోని టౌన్ హాల్ నందు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసమర్థ ప్రభుత్వాలపై ప్రజలు తిరుగుబాటు సమయంలో కొత్త పార్టీలు ఆవిర్భవించడం సహజమేనని, అమరుల ఆకాంక్షల నెరవేర్పు కొరకు కవితక్క నేతృత్వంలో నూతన పార్టీ ఆవిర్భవించబోతుందన్నారు. రాష్ట్రం లో ప్రధాన పార్టీలు అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు ప్రజల కు ఏంమేలు చేశాయని వ్యాఖ్యానించారు. ప్రజల కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వాలు అధికారంలో ఉండడానికి ఏమాత్రం తగదని ఆయన అన్నారు. ప్రజల బాగోగుల కంటే పార్టీల నాయకులు వారి పదవులు కాపాడుకోవడం, ఆస్తులు సంపాదించుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. అందుకే ప్రజా



సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతనంగా పార్టీ ఏర్పాటు చేసి ప్రజలను మమేకం చేసుకొని ఉద్యమాల దిశగా కవితక్క అడుగులు వేస్తుందని కవితక్క ఆశయాలకు ప్రజల మద్దతు వారి దీవెనలు ఉంటాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఈనెల 25న నూతన పార్టీ ఆవిర్భావ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ రావు మందడి సోమిరెడ్డి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, జిల్లా నాయకులు ధరావత్ లక్ష్మణ్ చంటి నరసింహారావు రాహుల్ నాగుల్ మీరా వేణు నకరికంటి చిరంజీవి ధారావత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే...'ఎరైవ్ -ఎలైవ్' లక్ష్యం

❖ ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీసు ఐజి.చంద్రశేఖర్ రెడ్డి

❖ అవగాహన కార్యక్రమానికి భారీగా ప్రజా స్పందన

**దశ, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వినాయక ఫంక్షన్ హాల్ లో యస్సై.సాయికిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఐజి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మానవ సమాజంపై ప్రధానంగా రెండు ప్రమాదాలు పొంచిఉన్నాయని తెలిపారు. వాటిలో ఒకటి సైబర్ నేరాలు ,రెండవది రోడ్డు ప్రమాదాలని అన్నారు. సైబర్ నేరాలకు ప్రజలు గురైనా ,బహుశా డబ్బులు మాత్రమే కోల్పోతామని , అదే రోడ్డు ప్రమాదాలకు గురైతే ఏకంగా ప్రాణాలే కోల్పోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. అందుకోసం రోడ్డుపైకి వచ్చే ప్రతి వారికి ప్రయాణాలపైన,




ప్రమాదాలపైన అవగాహన కలిగి ఉండాలని కోరారు. అందుకోసం ప్రజా ప్రభుత్వం 99రోజుల ప్రణాళికను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. హైదరాబాద్ నుండి అశ్వారావుపేట వరకు హైవే పై రావాలంటే చాలా ప్రమాదకరంగా రోడ్లు, వాహనాల మితిమీరిన వేగం భయానకంగా ఉందన్నారు. ప్రజా భాగస్వామ్యం లేనప్పుడు ప్రభుత్వాలు ఎన్ని సభలు ,సమావేశాలు ,అవగాహన సదస్సులు పెట్టినా బూడిదలో పోసిన పన్నీర్ లాగానే మిగులుతుందన్నారు. రోడ్డు పైకి వచ్చే ప్రతివారు సెల్ ఫోన్ తో డ్రైవ్ చేయకుండా ,ద్విచక్రవాహనంపై హెల్మెట్ ధరించాలని సూచించారు. కారులో ఉంటే సీట్ బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ప్రారంభమైన అవగాహన సభలో జిల్లా కలక్టర్ అంకిత్ ,జిల్లా ఎస్పీ .రోహిత్ రాజ్ ,పాల్వంచ డిఎస్పీ సంతోష్ కుమార్ ,అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి లు ప్రసంగించారు. సర్పంచ్ పగడాల రమాదేవి ,మార్కెట్ యార్డు చైర్మన్ వాసం రాణి , ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాస్ ,స్థానిక ప్రజా ప్రతినిధులు ,రాజకీయ నాయకులు ,ఆశా వర్కర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- అజాగ్రత్త ప్రయాణంతో ప్రాణాలకు ముప్పు
- జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా నుండి రోడ్డు భద్రత పై నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పిల్లలమర్రి వద్ద బ్లాక్ స్పాట్స్ లను పరిశీలించిన తదుపరి రుద్రంగి కన్వెన్షన్ హాల్ నందు పోలీస్ శాఖ ఆద్వర్యంలో విద్యార్ధులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు నలమద పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదలతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ఈ నేపద్యంలో రోడ్డు భద్రత ను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకై అవగాహన కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. రోడ్డు మీద అజాగ్రత్తగా ప్రయాణం చేస్తే ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని, ఓవర్ స్పీడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, సిట్ బెల్ట్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనాలను నడపడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దేశంలో 2023లో రోడ్డు ప్రమాదలలో 4.5లక్షల మంది మృత్యువాత పడ్డారని వివరించారు. ముఖ్యంగా యువత ఓవర్ స్పీడ్ తో వాహనాలను నడుపుతూ ప్రమాదలకు గురవుతున్నారని, ఓవర్ స్పీడ్ వెళ్లకుండా జాగ్రత్తగా వాహనం నడిపితే దాదాపు 50శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. అదే విదంగా సెల్ ఫోన్ నడుపుతూ వాహనాలను డ్రైవింగ్ చేయరాదని, సీట్ బెల్ట్ ధరిస్తే ఆక్సిడెంట్ సమయంలో ప్రాణాలను నిలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు వీటిని ఆచరణ చేస్తే చాలని వీటితోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రయాణ సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తు జాగ్రత్తగా ప్రమాదనివారణచర్యలుతీసుకుంటేరోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉంటూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రాణాలను నిలుపుకోవలని, ముఖ్యంగా డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సూర్యాపేట జిల్లాకు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రాణాలకు కాపాడాలని సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు మీడియా ప్రతినిధులకు హెల్మెట్స్ ను అందించి ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డిఐజి శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్టీసీ డిఎం సునీత, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్, సూర్యాపేట కోదాడ తిరుమలగిరి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు మున్సిపల్ కమిషనర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ జైలు తనిఖీ చేసిన డాక్టర్ సౌమ్య మిశ్రా

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర కరాగార శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా శుక్రవారం సూర్యాపేట సబ్ జైల్ ను సందర్శించి తనిఖీ చేశారు. జైలు పరిసరాల పరిశుభ్రత, ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖైదీల సమస్యలు, అవసరాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. జైలులో ఉన్న ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిన డీజీ, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సరిపడా నిల్వ ఉంచాలని సూచించారు.అదే విధంగా, జైలులో భద్రతా లోపాలు ఎక్కడైనా ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఖైదీల పునరావాసానికి సంబంధించిన కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ తనిఖీలో కారాగార శాఖ అధికారులు, హైదరాబాద్ రేంజ్ డీఐజీ ప్రిజన్స్ డా.డి.శ్రీనివాస్,నల్గొండ డిఎస్ జె ఏ ఆర్. శోభన్ బాబు,సూర్యాపేట సబ్ జైల్ సూపరింటెండెంట్ బి.సుధాకర్, పాల్గొన్నారు.

## టీజీ ఈ జెఏసి ఆధ్వర్యంలో నిరసన



**దశ, నేరేడుచర్ల :** టీజీ ఈ జెఏసి పిలుపుమేరకు నేరేడుచర్ల ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణములో నాలుగు ప్రధాన డిమాండ్ల సాధన కొరకు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి జేఏసీ నాయకుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు . ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు, యుటిఎఫ్ మండల పెన్షనర్ల సంఘం, మండల రెవిన్యూ అసోసియేషన్, మండల ఎంపీడీవో ఉద్యోగులు నాలుగు ప్రధాన డిమాండ్ల సాధన కొరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని వినతి పత్రాన్ని మండల రెవెన్యూ అధికారి ఎస్ సైదులు కి సమర్పించారు. పి ఆర్ టి యు రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి యూటీఎఫ్ జిల్లా నాయకులు నా గండ్ల నరసింహారావు పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణ చంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నేడు నాలుగు ప్రధాన డిమాండ్స్ అయిన జూన్ 2 వరకు పిఆర్సి కమిటీ తెప్పించి అమలు చేయాలని, నూతన హెల్త్ కార్డులను మే నెల వరకు విధాన రూపకల్పన చేయాలని, ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల పెండింగ్ బిల్లులన్నింటిని రెండు విడతలుగా విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, 2003 డీఎస్సీలో ఎన్నికైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం బాధ్యులు బుద్ధారెడ్డి, జిలకర రామస్వామి, ఎంపీడీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, రెవిన్యూ ఉద్యోగులు వివిధ జడ్పిహెచ్ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం బాలు, పి సత్యనారాయణ రెడ్డి, బట్టు మధు, కట్ట పరశురాములు, పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షుడు కొనతం వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి ,కట్టా శ్రీనివాస్ రెడ్డి, ఆర్ దీప్లా నాయక్ ,దాసరి శ్రీనివాస్, పి ఆర్ టి యుమండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి అక్కయ్య బాబు, యూటీఎఫ్ నాయకులు కే. వెంకటేశ్వరరావు, పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చందమల్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్, మండల పి ఆర్ టి యునాయకులుఎం వెంకట రెడ్డి ,బికోజి శ్రీనివాస్, మహిళా నాయకురాలు పి. సంధ్య, స్వాతి, నాగమణి, సైదిరెడ్డి, ఎన్. విజయకుమార్ ,జానకి రాములు,బాలు, నాగరాజు, హర్షిత్, పెన్షనర్స్ సుందర్ రావు, సుందరయ్య, లక్ష్మారెడ్డి, కృష్ణయ్య, సైదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**దశ, మణుగూరు :** మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం 20 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.15 లక్షల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ గారు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా గారు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ సమీక్ష సమావేశం

- ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**దశ, మణుగూరు:** మణుగూరు మండలంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ సమీక్ష సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రి పనితీరును సమీక్షించారు. సమావేశంలో ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, సిబ్బంది పనితీరు వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆసుపత్రి అందిస్తున్న సేవలను హృదయపూర్వకంగా అభినందిస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. గౌరీ ప్రసాద్, ఎంఆర్ఓ నరేష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కోర్స ఆనంద్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కులగణన వివరాల విడుదలపై తీన్మార్ మల్లన్నకు సర్వత్రా ప్రశంసలు

- టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్.
- టిఆర్పీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** కులగణన ద్వారానే సింహాభాగం ఉన్న బీసీలకు న్యాయం జరుగుతుందని అనేక సందర్భాల్లో పాలకుల దృష్టికి టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీసుకెళ్లారని, కులగణన వివరాల విడుదలపై తీన్మార్ మల్లన్న కు సర్వత్రా ప్రశంసలు వినిపిస్తున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. తీన్మార్ మల్లన్న కృషివలనే పాలకులు కులగణను విడుదల చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లోని పూలే విగ్రహం వద్ద తీన్మార్ మల్లన్న చిత్రపటానికి శుక్రవారం టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ తో పాటు నాయకులు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులగణన అంశాన్ని దేశవ్యాప్తంగా ప్రాధాన్యంగా తీసుకువచ్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కృషిని బహుజన వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కులగణన తప్పనిసరి అని తెలిపారు. కులగణన ద్వారా వెనుకబడిన వర్గాల అసలు పరిస్థితి వెలుగులోకి వచ్చి, వారికి తగిన విధంగా విద్యా, ఉద్యోగులపరంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న ఈ అంశాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా సామాజిక న్యాయం సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆయన చేసిన పోరాటం వల్లే ఈ రోజు కులగణనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళా విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, ఉపాధ్యక్షురాలు వర్రె కవిత ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్ కవిత, ఆత్మకూరు ఎస్ మండలాధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండలధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్,కుంభం వెంకన్న యాదవ్, సూపర్ సైదులు, సట్టు నాగయ్య, వెంకటేష్, నేలచర్ల మధు ప్రజాపతి, లింగాల సైదులు, ఛాంప్లా, ఉపేందర్, బోడపట్ల మధు గౌడ్,వెంకన్న, రఘు మోహన్, గట్టు గోపి, సుమన్, దీప మాల,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా ఉన్న అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రతెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆర్డీఓ వేణు మాధవరావు, స్థానిక తహశీల్దార్ కృష్ణయ్యకి వినతి పత్రం అందజేశారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి తెలిపారు. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలన్నారు. హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలన్నారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు మన్నూరు నాగన్న, టిపియుఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యామ రమేష్, సంఘం జిల్లా అధ్యక్షులు నేరెళ్ల దేవరాజ్, డిప్యూటీ తాసిల్దార్ లాలు, జిపిఓ ల సంఘం అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, జూలకంటి వెంకట్ రెడ్డి, రామకృష్ణ, కృష్ణారెడ్డి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల పీఆర్సీ మరియు ఐదు డిఏలు హెల్త్ కార్డు, పాత పెన్షన్స్ స్కీము అమలు చేయాలని కోరుతూ... ఓయూ లో ఉద్యోగ సంఘాల నిరసన



**దశ ఓయూ :** ఉస్మానియా యూనివర్సిటీ లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉస్మానియా యూనివర్సిటీ లోని నాలుగు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యోగులు బోజన విరామ సమయంలో ఓయూలోని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు 51 శాతం ఫిట్‌మెంట్‌తో పాటు, తెలంగాణాలో పీఆర్సీ అమలు చేయాలన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల బకాయిలు భారీగా పేరుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి వారి కుటుంబాల ఇబ్బందులను తొలగించాలన్నారు. కొత్త ఈహెచ్ఎస్ స్కీం విధి విదానాలను వెంటనే రూపొందించి ఉద్యోగుల, పెన్సనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు కుమార్, జనరల్ సెక్రెటరీ ఉపేందర్ ఎన్జీఓస్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ ఖాన్, జనరల్ సెక్రెటరీ బి వెంకటేష్, టెక్నికల్ స్టాఫ్ సోసియేషన్ అధ్యక్షుడు నాగరాజా రావు, జనరల్ సెక్రెటరీ అక్బర్ బెగ్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పవన్ కుమార్ , జనరల్ సెక్రెటరీ మొయిజోద్దీన్ అఫ్సర్, ఉద్యోగ సంఘాల నాయకులు యూసఫ్, బిక్షపతి రామాంజనేయులు. ఖలీల్, మల్లేష్ ఓ ఎస్. నర్సింగ్ రావు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి: టీజీ ఈజేఏసీ నిరసన



**దశ, అబ్దుల్లాపూర్ మెట్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీ ఈజేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిషత్ కార్యాలయాల్లో ఉద్యోగులు భారీ నిరసన చేపట్టారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ తుల్జా ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా , తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర అధ్యక్షులు ఈర్లపల్లీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించాలని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన కొత్త వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (OPS) అమలులోకి తీసుకురావాలని, రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, రజినీకాంత్ రెడ్డి, రాజశేఖరరెడ్డి, శివప్రసాద్, బబితతో పాటు రెండు మండలాల పరిషత్ కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.